జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం | 3 | జనవరి | 2025 ◆ పేజీలు : 6

# గ్రామైక్య సంఘా సభ్యులు ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, జనవరి 2, (ప్రజాజ్యోతి)**



గ్రామైక్య సంఘా సభ్యులు ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.తిమ్మాపూర్ మండలంలోని ముక్తపల్లి గ్రామ పంచాయితీ ఆవరణలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ క్యాంపును

మిగతా 2 లో...





## కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు గ్రామాలలో

# ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

### రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

**చిగురుమామిడి జనవరి 01 (ప్రజాజ్యోతి)**

చిగురుమామిడి మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అలాగే హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల, కార్యకర్తల సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారులతో మాట్లాడి వెంటనే పూర్తి చేయాలని చెప్పారు రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతలంతా కలిసికట్టుగా పనిచేయాలని మంత్రిపన్న ప్రభాకర్ సూచించారు ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారు నిత్యం ప్రజలతో ఉండి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని సూచించారు ఇప్పటికే ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేసిందని వెల్లడించారు రైతు భరోసా సంక్రాంతికి ప్రారంభమవుతుందని దాని విధివిధానాలు ససబ్ కమిటీ ఫైనల్ చేస్తుందని తెలిపారు సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చామని, మహిళలకు ఆర్టీసీ ద్వారా ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు వంట గ్యాస్ అందిస్తున్నామని తెలియజేశారు ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలో ఇప్పటికే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్ని గురుకుల పాఠశాలలో డైట్ చార్జీలు పెంచామని పేర్కొన్నారు గత ప్రభుత్వం హాయంలో ప్రజలకు రేషన్ కార్డు అందించలేదని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని తెలిపారు. ఇంద్ర మహిళలు చురుగ్గా నడుస్తుందని వాటిని త్వరలో ప్రకటిస్తామని అన్నారు ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను కార్యకర్తలు పథకాల అమలు తీరును ప్రజలకు వివరించి వారికి అవగాహన కల్పించాలని సూచించారు మండలంలోని 17 గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షులు , కార్యదర్శులు,మీ గ్రామ సమస్యలు రోడ్లు. డ్రైనేజీలు బస్సు సౌకర్యాల తదితర సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు రానున్న వేసవి కాలంలో ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా ఇప్పటినుండే పకడ్బందీగా చర్యలు చేపట్టి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు మండలంలో పార్టీకి సంబంధించిన కార్యక్రమాలను మండల స్థాయిలో అందరూ కలిసికట్టుగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో 17 గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రామగుండం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, జనవరి 2 (ప్రజాజ్యోతి)**

రామగుండం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు.రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని ఆరవ డివిజన్ సప్తగిరి కాలనీ,ఐ బి కాలనీలలో టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ. 6.2 కోట్లతో చేపట్టనున్న సి సి రోడ్డు,కల్వర్ట్,వరద నీటి కాలువల నిర్మాణానికి గురువారం శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో ఏడాది కాలంలో దాదాపు రూ 300 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు.మరో రూ.200 కోట్ల విలువైన పనులు టెండర్ దశలో ఉన్నాయన్నారు. సుమారు రూ.40 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రామగుండం లో పవర్ ప్రాజెక్ట్ లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. 25 ఏళ్లుగా పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన రామగుండంను

మిగతా 2 లో...

# స్థానిక ఎన్నికల్లో గెలుపొంది వచ్చినవారే నా వాళ్లు

### మెరుగైన వైద్యం విద్య అందిస్తాం మంత్రి పొన్నం ప్రభాకర్



2 లో...

# ప్రభుత్వ పాఠశాలలో పాఠాలు బోధించిన కలెక్టర్

**కరీంనగర్ బ్యూరో, జనవరి 2, (ప్రజాజ్యోతి)**



తిమ్మాపూర్ మండలంలోని నల్లగొండ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆరవ తరగతి విద్యార్థులకు గణిత శాస్త్రాన్ని బోధించారు. పిల్లలతో మమేకమై వారిని పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు.సిలబస్ గురించిన ప్రశ్నలు వేస్తూ జవాబులు రాబట్టారు. 8వ తరగతి విద్యార్థులను సైన్స్ గురించిన ప్రశ్నలను అడిగారు. విద్యార్థులు సరైన జవాబులు ఇవ్వడంతో ఉపాధ్యాయుల బోధన పట్ల సంతృప్తి చెందారు.నల్లగొండ ప్రభుత్వ పాఠశాలలో బోధన బాగుందని ఉపాధ్యాయులను అభినందించారు.విద్యార్థుల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపేందుకు తల్లిదండ్రులను

మిగతా 2 లో...

## గ్రామైక్య సంఘా సభ్యులు ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు.క్యాంపు నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి రిజిస్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మహిళలతో మాట్లాడుతూ 45 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా ఆరోగ్య మహిళ కార్యక్రమంద్వారానిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రతి మహిళ ఉచితవైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు.గ్రామంలోని ప్రతి మహిళకు తప్పనిసరిగా వైద్యపరీక్షలు జరగాలని,ఆ దిశగా గ్రామ సంఘాల సభ్యులు అవగాహన తీసుకురావాలని కోరారు. <ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే కాకుండా మారుమూల గ్రామాల్లోనూ క్యాంపులు నిర్వహించి ఆరోగ్య మహిళ పరీక్షలు చేయాలని వైద్య ఆరోగ్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు.వ్యాధి నిర్ధారణ అయిన వారిని గుర్తించి వైద్యసహాయం అందించాలని తెలిపారు.ఈ క్యాంపులో జిల్లా కలెక్టర్ హిమోగ్లోబిన్ పరీక్ష చేయించుకున్నారు.

### అంగన్వాడీ కేంద్రం సందర్శన

ముక్తపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా సందర్శించారు. పిల్లల హాజరు, నమోదు రిజిస్టరును పరిశీలించారు. బోధిస్తున్న సిలబస్ గురించి అంగన్వాడీ టీచర్ ను అడిగారు. సరఫరా అవుతున్న పోషకాహారం పరిశీలించారు. అంగన్వాడికి పిల్లల హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. గృహ సందర్శనలు చేసి తల్లిదండ్రులకు అంగన్వాడి సేవల గురించి అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీ, బాలింతలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎంపీడీవో విజయ్ కుమార్, కోఆర్డినేటర్ సనా పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పాఠాలు బోధించిన కలెక్టర్



(మొదటి పేజీ తరువాయి...)

ఒప్పించాలని సూచించారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, కిచెన్ గార్డెన్ పట్ల ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంఈఓ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారావు పాల్గొన్నారు.

## రామగుండం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

(మొదటి పేజీ తరువాయి...)

అభివృద్ధి పథంలో నడిపించి పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సప్తగిరి కాలనీ మరో సారి ముంపుకు గురి కాకుండా వరద నీటి కాలువ నిర్మాణం చేపడుతున్నామన్నారు.కాలువలోకి చెత్త చేరకుండా పక్కన పాత్ వే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.నగరంలో జరుగుతున్న అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),రామగుండం నగరపాలక సంస్థ కమీషనర్ అరుణశ్రీ,కార్పొరేటర్లు మహంకాళి స్వామి,బాలరాజ్ కుమార్,నాయకులు పాతపెల్లి ఎల్లయ్య,నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్, ఇ ఇ రామన్,డి ఇ హనుమంత్ నాయక్,ఎ ఇ లు చంద్ర మౌళి,మీర్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనర సింహ స్వామి వారి ఆదాయం 96,791 రూపాయలు

*ధర్మపురి (జనవరి 02)ప్రజా జ్యోతి:*

జనవరి 02,25 గురువారం రోజున జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనర సింహ స్వామి దేవాలయంనకు వచ్చిన ఆదాయం వివరాలు ఇలా ఉన్నాయి.వివిధ రకాలుగా టికెట్లు ద్వారా 51,713 రూపాయలు,ప్రసాదాలు 36,570 రూపాయలు,అన్నదానం ద్వారా 8,508 రూపాయలు రాగ మొత్తం 96,791 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు

### పోలీస్ కమీషనర్,అభిషేక్ మొహంతి

*కరీంనగర్ క్రైం,జనవరి 02,ప్రజాజ్యోతి,*

కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు.అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు,అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు.

ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు.



### డ్రోన్ల వినియోగంపై నిషేదాజ్ఞలు

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్,రిమోట్ కంట్రోల్ డ్రోన్స్,రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఏయిర్ క్రాఫ్ట్ ల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నిషేదాజ్ఞలు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.

### బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై నిషేదాజ్ఞలు

సాధారణ పౌరులు,ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను ఈ నెల 31 వరకు పొడిగించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాధులు వస్తున్న నేపధ్యంలో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఐపిసి 188. హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేదాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,

## స్థానిక ఎన్నికల్లో గెలుపొంది వచ్చినవారే నా వాళ్లు

*సైదాపూర్ జనవరి 2 ప్రజా జ్యోతి*

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కార్యకర్తలనుద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ 2025 సంవత్సరంలో అంత మంచే జరుగుతుంది హుస్నాబాద్ గౌరవాన్ని మరింత పెంచుతా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ బలోపేతం పై పని చేయాలి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలవాలి సర్పంచ్ లుగా మన వాళ్ళే గెలవాలి ఎన్నికల్లో పోటీ చేసే వారు గ్రామాల్లో కష్టపడి పని చేయాలి నియోజకవర్గంలో విద్యా,వైద్యం సాగునీరు అందించడం నా తొలి ప్రాధాన్యత ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా చిగురు మామిడి, సైదాపూర్ మండలాలకు సాగు నీరు అందించే బాధ్యత నాది ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామగ్రామాన ప్రతి ఇంట్లో అవగాహన కల్పించాలి ఇప్పటికే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ పూర్తి చేశాం 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ అందిస్తున్నాం ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుంది అర్హులకు తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూస్తా ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తాం అని ఎవరైనా ప్రజలను మోసం చేస్తే సహించేది లేదు కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయి సంక్రాంతి కి రైతు భరోసా ఇస్తాం సన్న వడ్లకి 500 బోనస్ ఇచ్చాం వరి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు వేసాం పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచాం ప్రభుత్వ ఉద్యోగులు ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయి ఇప్పటికే గ్రామాల్లో రోడ్లు ఓపెన్ జిమ్ ల నిర్మాణం జరుగుతుంది ప్రతి గ్రామానికి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తం మెరుగైన విద్య వైద్యం అందించే బాధ్యత నాది కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలు ఆలోచించాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొంత సుధాకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్ కిష్టయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాదెండ్ల రాజు కుమార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే

*జగిత్యాల రూరల్, జనవరి 2, ప్రజా జ్యోతి:*

జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామ ఆదర్శ బడుగు బల హీన వర్గాల అభివృద్ధి సంఘం ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్లో మర్యాదపూర్వకంగా కలువగా నూతన కార్యవర్గాన్ని అభినందించి, శుభాకాంక్షలు తెలిపిన శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెరుకు జాన్, నాయకులు సత్తిరెడ్డి, పురిపాటి రాజిరెడ్డి,వంశి బాబు,సంఘం అధ్యక్షులు గర్వందుల గంగన్న ,ఉప అధ్యక్షులు గుండారపు రాజేష్, ప్రధాన కార్యదర్శి ఆకుల గంగాధర్,కోశాధికారి బండారు స్వామి,సంయుక్త కార్యదర్శి గిద్దె రాజ నర్సు తదితరులు పాల్గొన్నారు.



# 350 మంది నిరుద్యగులకు ఉచిత టెట్ కోచింగ్

### నెల రోజులపాటు ఉచిత కోచింగ్తో పాటు స్టడీ మెటీరియల్ పంపిణీ

### పోటీ పరీక్షల ఆశావాహులకు వీఎన్ఆర్ చేయూత

### బిఎడ్,డిఎడ్ అభ్యర్థులకు ముగిసిన టెట్ ఉచిత కోచింగ్

*కరీంనగర్ బ్యూరో,జనవరి 2, (ప్రజాజ్యోతి )*

వీఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న 350 మందికి బిఈడ్,డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ అందజేసినట్టు పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ ఉచిత కోచింగ్ ముగింపు సందర్భంగా నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు బాసటగా నిలిచేందుకు వీఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో ఉచితకోచింగ్ నిర్వహించమని వెల్లడించారు.డిసెంబర్ 04 నుండి 30 రోజుల పాటు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిపుణులైన అధ్యాపకులచే శిక్షణ తరగతులను నిర్వహించమని పేర్కొన్నారు. ఈ ఉచిత తరగతులకు ఉమ్మడి కరీంనగర్,నిజామాబాద్ మెదక్ అదిలాబాద్ జిల్లాల నుండి పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత హాజరై ఉచిత క్లాసులను సద్వినియోగం చేసుకున్నారని వెల్లడించారు.



# నేడు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి

**కరీంనగర్ బ్యూరో, జనవరి 2, (ప్రజాజ్యోతి)**

భారతమహిళాచైతన్యానికిఆద్యురాలు,చదువులతల్లి సావిత్రిబాయి పూలే అజన్మాంతము తాడిత,పీడిత జనాల అభ్యున్నతి కోసం భర్త జ్యోతిరావు పూలే తో కలిసి పరితపించారు.మన దేశంలో ఏ ఆడపిల్ల అయినా తమ గుండెల్లో పెట్టుకోవాల్సిన ఏకైక వ్యక్తి సావిత్రిబాయి పూలే మన దేశంలో ఆడపిల్లల చరిత్ర,వర్తమానం,భవిష్యత్తును అక్షరాలతో వెలిగించిన జ్ఞాన జ్యోతి భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే, ఎన్నో అవమానాలను ఎదుర్కొని,దాడులను ఎదుర్కొని,ఆడపిల్లలను బడిలోకి నడిపించారు.అంటే తను ఆ రోజుల్లో ఎంతో గుండె ధైర్యం గల దీరవనిత అని చెప్పకనే చెప్పవచ్చును. ఈరోజుల్లో స్త్రీలు మగవారితో సమానంగా విద్యా ఉద్యోగాలలో పోటీపడి,అలాగే పార్లమెంటులో,అసెంబ్లీలలో మంత్రులుగా,రాష్ట్ర పతులుగా, దేశ ప్రధానిగా అయ్యారంటే దానికి మూల కారణం ఒకే ఒక ఏకైక వ్యక్తి మన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే,తండ్రి, ఖందోజి నేవసే,తల్లి లక్ష్మీబాయి నేవసేలకు ముగ్గురు సంతానం కాగా మూడో సంతానంగా సావిత్రిబాయి పూలే 1881 జనవరి 3న నేటి మహారాష్ట్రలోని సతారా జిల్లా నయగావ్ అనే చిన్న గ్రామంలో జన్మించింది.తన చిన్నతనంలోనే తన ప్రగతిశీల ఆలోచనలతో,మహిళల కోసం, ప్రత్యేకంగా విద్యాభివృద్ధి కోసం గొప్ప మార్గదర్శకురాలిగా నిలిచింది.సావిత్రిబాయి తొమ్మిదవ ఏటానే 12 ఏళ్ల జ్యోతిరావు పూలే తో 1840లో వివాహం జరిపించారు.నిరక్షరాశులయిన సావిత్రిబాయికి భర్త జ్యోతిబాపూలే చదువు నేర్పించి మొదటి గురువు అయ్యాడు.1848లో భర్త జ్యోతిరావు



పూలే తో కలిసి అణగారిన వర్గాల బాలికల కోసం పూణేలో కేవలం 9 మంది బాలికలతో మొదటి పాఠశాలను ప్రారంభించి, ఆ పుణ్య దంపతులు తమ జీవిత కాలంలో మొత్తం 52 పాఠశాలలను స్వయంగా ప్రారంభించరు. వారి ఆధ్వర్యంలో తాడిత,పీడిత ప్రజలకు చదువు నేర్పించారు. ఇందులో ప్రత్యేకంగా మహిళల కోసం 18 పాఠశాలలు ప్రారంభించి.మహిళల విద్యకు ఆ రోజుల్లోనే పునాదులు వేసిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే.ఆమె స్త్రీలకు చదువు చెపుతున్న క్రమంలో ఎన్నో అవమానాలను దాడులను ఎదుర్కొని మొక్కవోని ధైర్యంతో పాఠశాలలను ముందుకు నడిపిన దీరవనిత సావిత్రిబాయి పూలే,1852లో మహిళా సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని ఏర్పాటు చేసి,లింగ సమస్యలతో పాటు,కులమత పితృస్వామ్య వ్యవస్థల అణచివేతకు వ్యతిరేకంగా సేవా మండల్ పోరాడింది. అసత్యాలతో, అగ్రవర్ణ దురహంకారపు నిచ్చెల మెట్ల కుల వ్యవస్థగా నిర్మితమైన సమాజంలో సత్యాన్ని సోదించడానికి 1873లో మహాత్మ పూలే తో కలిసి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసింది.బాల్య వివాహాలకు,మూఢనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా పోరాడింది. అలాగే వితంతు పునర్వివాహాల కొరకు ఉద్యమించారు.గర్భవతులైన వారికి పురుడులు పోసి వారి కళ్ళలో వెలుగు చూశారు, అలా పురుడు పోసుకున్న ఓ బ్రాహ్మణ మహిళ వదిలేసి పోయిన ఓ బిడ్డను దత్తత తీసుకొని యశ్వంత్ అని పేరు పెట్టి తమ ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా పెంచి పెద్ద చేశారు పూలే దంపతులు.తన భర్త జ్యోతిబాపూలే. మరణించినప్పుడు జ్యోతిబాపూలే చితికి తానే స్వయంగా నిప్పు పెట్టి కొత్త సాంప్రదాయానికి తెర లేపింది సావిత్రిబాయి పూలే, 1896 -97 లో సంభవించిన తీవ్ర కరువు ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జన జీవనాన్ని అతలాకుతలం చేశాయి. అప్పుడు సావిత్రిబాయి పూలే కరువు ప్రాంతాల్లోని దళితులు, పేదల కోసం సావిత్రి బాయి పూలే జోల పట్టి విరాళాలు సేకరించి వారందరికీ అందించి జీవనోపాధిని కల్పించారు. చివరకు మహనీయురాలైన సావిత్రిబాయి పూలే ప్లేగు వ్యాధి సోకి 1897 మార్చి 10న పరమపదించారు. సావిత్రిబాయి పూలే భారతదేశపు మొట్టమొదటి ఆధునిక స్త్రీవాదులలో ఒకరిగా కీర్తింపబడినారు.నిజానికి ఈ సావిత్రిబాయి పూలే ఆ రోజుల్లో పాఠశాలలు నెలకొల్పపోతే ఈనాడు దళిత బహుజన, అగ్రవర్ణ స్త్రీలకి ఇప్పటికీ విద్య అందని ద్రాక్షలాగా ఉండేదేమో...

# ప్రైవేట్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు





## విద్యరంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

## మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించండి

## కామారెడి జిలా ఎలారెడి లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం



**కరీంనగర్ బ్యూరో, జనవరి 2, (ప్రజాజ్యోతి)**

రానున్న పట్టవద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరుకు కృషిచేస్తానని కరీంనగర్ ,అదిలాబాద్ ,నిజామాబాద్ ,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా వి.నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.గురువారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి లో పలువురు పట్టబద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంధాలయాల్లో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగుల సౌకర్యార్థం ప్రభుత్వం పక్షాన మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కృషి చేస్తాననిఅన్నారు. పట్టభద్రుల సంక్షేమానికి,ఉద్యోగ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ఒక విద్యావేత్తగా నిస్వార్ధంగా సేవ చేయడానికి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న హెల్త్ కార్డు తో పాటు మినిమం బేసిక్స్ సాలరీ అమలుకు కృషిచేస్తానని అన్నారు.ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యజమాన్యాలు నిధులు విడుదల కాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారానికి ఒక పెద్దన్నలా నిధుల విడుదలకు సహకరిస్తానని వెల్లడించారు.నిరుద్యోగుల సమస్యల నిర్మూలించేందుకు ఒక సదుద్దేశంతో పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు.నిరుద్యోగ యువతకు అండగా ఉంటూ ఉద్యోగ రూపకల్పనలో భాగస్వామ్యం అవుతూ ఒక పెద్దన్న పాత్ర పోషిస్తానని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ ను అమలు చేసే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అల్ఫోర్స్ ఆధ్వర్యంలో విఎన్ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఆన్‌లైన్‌లో వీడియో క్లాసెస్ , టెస్ట్ పేపర్లు,స్టడీ మెటీరియల్ ను అందచేయడం జరుగుతుందని..ఈ యాప్ ను డౌన్ లోడ్ కోసం క్యూ ఆర్ కోడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి నిరుద్యోగ యువత ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.రానున్న రోజుల్లో గ్రంధాలయాల్లో,బీసీ స్టడీ సర్కిల్ లో తన వంతుగా మరిన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తానని తెలిపారు. ఎమ్మెల్సీగా గెలిచినా తరువాత నిరుద్యోగ యువత కోసం ప్రతి జిల్లా కేంద్రంలో విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తానని తెలిపారు.రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## మున్సిపాలిటీకి డి ఎం ఎఫ్ టి నిధుల మంజూరు

**చొప్పదండి, జనవరి 2 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనుల కోసం రూ.36.50 లక్షల మంజూరైనట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచన మేరకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి డి ఎం ఎఫ్ టి కింద ఈ నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కి 19 డివిజన్ నేతల కృతజ్ఞతలు.



**కరీంనగర్ బ్యూరో, జనవరి 2, (ప్రజాజ్యోతి)**

కరీంనగర్ పట్టణం 19 డివిజన్ పరిధిలో నాయి బ్రాహ్మణ కుల సంఘ భవనం వద్ద బోర్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు స్థానిక నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో 19 డివిజన్ కార్పొరేటర్ ఎదుల్ల రాజశేఖర్,పొన్నాల రాము,ఎడమ సాయికృష్ణ రెడ్డి,అవదుర్తి సాయికుమార్, నాయి బ్రాహ్మణ గౌరవాధ్యక్షులు శ్రీరాముల ఎల్లయ్య, సవనపెల్లి ఆనందం, ముత్యాల లక్ష్మాన్, గుంజపడుగు మురళీకృష్ణ, తూముల రవి దొంతి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ ప్రవేశ పరీక్ష దరఖాస్తులకు చివరి తేదీ ఫిబ్రవరి 1

**చొప్పదండి, జనవరి 2 (ప్రజాజ్యోతి):**

రుక్మాపూర్ సైనిక్ పాఠశాల ఆరవ తరగతి ప్రవేశ పరీక్షకు ఫిబ్రవరి 1 లోగా దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల డైరెక్టర్ కె సి రావు, ప్రిన్సిపాల్ జి కాళహస్తి తెలిపారు. ఇటీవల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 5వ తరగతిలో ప్రవేశాలకు ఇచ్చిన వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.1-4-2014, 31-3-2016 ల మధ్య జన్మించిన వారే అర్హులని వివరించారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**చొప్పదండి, జనవరి 2 (ప్రజాజ్యోతి):**

2025-26 విద్యా సంవత్సరానికి రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎన్ .సుధాకర్ తెలిపారు. ఆరో తరగతిలో 100 సీట్లు, ఏడు నుంచి పదవ తరగతిలో మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 28 తేదీలోగా మీసేవ కేంద్రాలలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష జరుగుతుందని, 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## రేట్ల పెంపు జీవో విడుదల చేయాలని సివిల్ సప్లై హమాలీల సమ్మె

**హుజురాబాద్, జనవరి 2, ప్రజా జ్యోతి:**



రేట్ల పెంపు జీవో విడుదల చేయాలని కోరుతూ హుజురాబాద్ సివిల్ సప్లై హమాలీలు గురువారం సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా అమాలి సంఘ నాయకులు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రేట్ల ప్రకారం జీవో విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సివిల్ సప్లై గోదాముల్లో ఎగుమతి, దిగుమతి జరగడంలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెంచిన రేట్ల జీవో విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మె చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు ఎర్ర కుమార్,కొండ్ర కనకయ్య,కోండ్ర సంపత్, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో విజయం సాధించాలి

**బాలగోకులం పిల్లలతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



*కరీంనగర్ బ్యూరో, జనవరి 2, (ప్రజాజ్యోతి)*

పట్టుదలతో విజయం సాధించాలని బాలగోకులం విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. వెంకట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఉజ్వల పార్కు సమీపంలో నిర్వహిస్తున్న బాలగోకులం ఆశ్రమాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా పిల్లలతో మాట్లాడుతూ చదువు ద్వారా ఏదైనా సాధించవచ్చని, ఉన్నత చదువులతో జీవితంలో ఎదగాలని సూచించారు. బాల గోకులంలో పెరుగుతున్న సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. టీనేజిలో విద్యార్థులు చెడదోవ పెట్టే అవకాశం ఉందని, అటువంటి మార్గాలని ఎప్పుడూ తిరస్కరించాలని అన్నారు. విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలను చూపించాలని, పత్రికలు చదవడం అలవాటు చేయాలని నిర్వాహకులను కోరారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలకు బాల గోకులం విద్యార్థులను పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ పౌండేషన్ చైర్మన్ గంప వెంకట్, నిర్వాహకులు ఏ.సతీష్, కే.రామ్మోహన్ రావు, కే.రాజేశ్వరి, ప్రతాప్ పాల్గొన్నారు.

## రైతు పైపులైన్ ను పగలగొట్టిన గ్రానైట్ క్వారీ నిర్వాహకులు...

**విద్యుత్ స్తంభాలు వేస్తూ నిర్లక్ష్యంగా పనులు..**

**పంట చేను ఎండిపోయిన స్పందించలేదని రైతు ఆవేదన..**



*చిగురుమామిడి జనవరి 2: (ప్రజా జ్యోతి)*

గ్రానైట్ క్వారీ నిర్వాకుల నిర్లక్ష్యం వల్ల తన వ్యవసాయ పైప్ లైన్ ధ్వంసం అయిందని, ఇదేంటని ప్రశ్నిస్తే, నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన గూళ్ల వీరయ్య అనే రైతుకు చెందిన వ్యవసాయ పైప్ లైన్ ను డిసెంబర్ 24న గ్రానైట్ నిర్వాహకులు విద్యుత్ స్తంభాలు వేసే పనిలో భాగంగా తమ పైపులైన్ ను పగలగొట్టి చెప్పకుండా వెళ్లిపోయారని వీరయ్య వారి పనితీరుపై బగ్గుమంటున్నాడు. నవాబుపేట గుట్ట గ్రానైట్ వరకు వేసినటువంటి కరెంటు పోల్ వల్ల ఇదంతా జరిగిందని, దీనికి కాంట్రాక్టర్, గ్రానైట్ క్వారీ ఇంచార్జి స్పందించడం లేదని వాపోయాడు. పైప్ లైన్ పగిలిపోవడం వల్ల మక్క చేను పంట ఎండిపోయిందని, నీరు లేకపోవడం వల్ల పంటకు దాదాపుగా 15వెయ్యిల రూపాయల నష్టం వాటిల్లిందని బోర్ మన్నాడు. బాధిత రైతు పిలుపుమేరకు ధ్వంసమైన పైప్ లైన్ వద్దకు వెళ్లి రైతును పరామర్శించి, పైపులైన్ పై వేసిన విద్యుత్ స్తంభాన్ని వెంటనే తీసేవేయాలని గ్రామానికి చెందిన మహమ్మద్ షాబోద్దీన్, కొక్కిస శ్రీనివాస్ గౌడ్, రానా ప్రతాప్ సింగ్ లు కాంట్రాక్టర్ కు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు వెంట విద్యుత్ స్తంభాలు వేయడం ఏమిటని వారు గ్రానైట్ నిర్వాహకులను ప్రశ్నించారు. నవాబుపేట నుండి కొండాపూర్ కు వెళ్లే రహదారిలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలను రోడ్డు వెంట వేస్తున్నారని, ఈ నిర్ణయాన్ని వెంటనే మార్చుకోవాలని వారు పేర్కొన్నారు. నష్టపోయిన రైతుకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ప్రైవేట్ ఆస్పత్రులను ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**ప్రభుత్వ నిబంధనలకు లోబడి వైద్య సేవలు అందించాలి**

**నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్య చర్యలు**

**డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు**







*జమ్మికుంట, జనవరి2, ప్రజాజ్యోతి:*

ప్రవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వైద్య సేవలు అందించాలని కరీంనగర్ జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు ఆదేశించారు.. జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులైన రిషిక పిల్లల హాస్పిటల్, వనిత స్కిన్ క్లినిక్ లను గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ఆసుపత్రిలోని వార్డులను, ఫార్మసీ రూములను తనిఖీ చేయడంతో పాటు, ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు గురించి రోగులను అడుగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు సరైన సౌకర్యాలు కల్పించాలని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని ప్రభుత్వ నిబంధనలకు లోబడి వైద్యం అందించాలని ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆసుపత్రి నిర్వాహకులకు హెచ్చరించారు. ధర్మారం పల్లె దవాఖానను తనిఖీ చేయడంతో పాటు ధర్మారంలో జరుగుతున్న వందరోజుల టీబీ నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.. టిబి నిక్షయ్ శివిర్ కార్యక్రమాలు తప్పనిసరిగా చేయాలని వైద్య సిబ్బందికి సూచించడంతో పాటు సమయపాలన పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని ఒకవేళ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్య సిబ్బందిని హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ విజయ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ అరుణ, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి, ల్యాబ్ సూపర్వైజర్ చదువు కిరణ్, ఏఎన్ఎం కవిత తదితరులు పాల్గొన్నారు...

## మహోన్నతమైన వ్యక్తి ఏ.బి బర్ధన్

**సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**

*కరీంనగర్ బ్యూరో, జనవరి 2, (ప్రజాజ్యోతి)*



భారత కమ్యూనిస్టు పార్టీని దేశవ్యాప్తంగా బలోపేతం చేయడం కోసమే తన జీవితాన్నంతా ధారబోసిన మహోన్నతమైన గొప్ప వ్యక్తి ఏ.బి.బర్ధన్ అని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి కొనియాడారు. సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఏ.బి.బర్ధన్ 9వ వర్ధంతిని పురస్కరించుకొని సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో బర్ధన్ చిత్ర పటానికి వెంకటస్వామి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ ఏ.బి.బర్ధన్ విద్యార్థి దశ నుండే కమ్యూనిజం వైపు ఆకర్షింపబడ్డారని, ఉన్నత విద్య అభ్యసించినప్పటికీ కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని నమ్మి దేశవ్యాప్తంగా అనేక కార్మిక సంఘాల ఏర్పాటులో కీలక భూమిక పోషించారని, ఎన్నో కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించి దేశంలో కార్మిక వర్గ పక్షపాతిగా పేరు ప్రఖ్యాతలు గడించారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఆయన కృషి మరువలేనిదని ముఖ్యంగా మహారాష్ట్రలో అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించిన గొప్ప నాయకుడని నాగపూర్ లో శాసనసభ్యులుగా పనిచేశారని, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా అనేక పర్యాయాలు పనిచేసే వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఏకీకరణ కోసం ఎంతో కృషి చేశారని, 2004లో యూపీఏ ప్రభుత్వ ఏర్పాటులో బర్ధన్ కీలకంగా వ్యవహరించాలని, పేద, బడుగు, బలహీన వర్గాలకు ఉపయోగపడే అనేక సంస్కరణలు చేయించడంలో కీలకంగా వ్యవహరించారని, ఆయన చొరవ వల్ల దేశంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం వచ్చాయని అన్నారు. దేశంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా అనేక వేదికల్లో ఆనాడే బర్ధన్ దేశ ప్రజలకు వివరించాడని దేశంలో లౌకిక ప్రజాస్వామ్య శక్తుల ఏకీకరణ అవసరమని మతోన్మాదాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆయన మరణించి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఆయన కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం సూచించిన అనేక మార్గదర్శకాలు నేడు అమలుపరచడం జరుగుతుందని ఆయన ఆశయాలను లక్ష్యాలను నేటితరం కమ్యూనిస్టు శ్రేణులు ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, పైడిపల్లి రాజు, బూడిద సదాశివ, కంది రవీందర్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి, కల్యాణ లక్ష్మి, చెక్కులను నేరుగా లబ్ధిదారులకు అందజేత..

**ఆపదలో ఉన్న వారికి అపన్న హస్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు..**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ..**

**ముత్తారం జనవరి ,02 (ప్రజా జ్యోతి)**



ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సీఎంపిఎఫ్ చెక్కులు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ తెలిపారు, ముత్తారం మండలంలోని లబ్ధిదారులకు 63 కల్యాణ లక్ష్మి చెక్కులు 33 సీఎంఆర్ఎఫ్, చెక్కులు నేరుగా లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు గురువారం రోజు హరిపురం గ్రామానికి చెందిన యారా సాయి రెడ్డి 50,000 రూపాయలు, తాడూరి రమేష్ 28000, జంగపెల్లి విజయ్ 23000 గల చెక్కులని హరిపురం మాజీ గ్రామ సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు మాజీ ఎన్ ఎస్ యు ఐ జిల్లా జనరల్ సెక్రెటరీ చేనవేన సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా పశువైద్యాధికారి మనోహర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా వెటర్నరీ సర్జన్ అధ్యక్షురాలు మనిషా పటేల్



**జగిత్యాల బ్యూరో జనవరి 2 ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లా పశుసంవర్ధక కార్యాలయంలో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి నరేష్ గార్లను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ మనీషా పటేల్ కొమ్మెర శుభాకాంక్షలు తెలిపారు., ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బద్దం రాజేందర్ రెడ్డి, జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు డాక్టర్ హిమజ, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ అశోక్, డాక్టర్ సంతోష్, డాక్టర్ దివ్య, డాక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు ,ప్రజా ప్రతినిధులు



**జగిత్యాల జనవరి 2 ప్రజా జ్యోతి:**

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా వైద్యాధికారి ప్రమోద్ , డిఆర్డిఓ రఘువరన్ ,జగిత్యాల జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు నాగేందర్ రెడ్డి ,కార్యవర్గ సభ్యులు,అధికారులు తదితరులు. జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మెన్ లు మహిపాల్ రెడ్డి,సందీప్ రావు,రాజలింగం,దీటి రాజీ రెడ్డి,ముత్యం రెడ్డి,సీఈఓ వేణు,తదితరులు.పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి రాజేశం గౌడ్



**జగిత్యాల బ్యూరో జనవరి 2 ప్రజా జ్యోతి:**

మాజీ మంత్రివర్యులు , సిరిసిల్ల శాసనసభ్యులు "కే.టీ.ఆర్" ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రివర్యులు రాజేశం గౌడ్ హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో బి. ఆర్. ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాజీ మంత్రివర్యులు మరియు సిరిసిల్ల శాసనసభ్యులు "కల్వకుంట్ల తారక రామారావు" (కే.టీ.ఆర్) ని కలిసిన "జి.రాజేశం గౌడ్" మాజీ మంత్రివర్యులు కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు

# రోగులు ప్రభుత్వ ఆసుపత్రి వినియోగించుకోవాలి

**ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించాలి**

**రోగుల చికిత్సలలో వైద్యుల నిర్లక్ష్యం చేయవద్దు**

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో జనవరి 2 ప్రజా జ్యోతి:**




ఆసుపత్రులలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్యసికిచ్చలు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ వైద్యులను ఆదేశించారు<జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో లోని మినీ కాన్ఫిడెన్స్ హాల్లో సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ అధికారులతో మరియు ప్రిన్సిపాల్ రివ్యూ మీటింగ్ తీసుకోవడం జరిగింది సివిల్ హాస్పిటల్ లో శానిటేషన్ మరియు కలర్స్ సోమవారం నుండి ఈ నెల లాస్ట్ వరకు పనులు కంప్లీట్ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఎమర్జెన్సీ వార్డులలో ఆక్సిజన్ పైప్ లైన్స్ అందే విధంగా ఏర్పాటు చేయాలని, నర్సింగ్ సిబ్బందికి, పారా మెడికల్ సిబ్బందికి బయోమెట్రిక్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూపరింటెండెంట్ మరియు ప్రిన్సిపాల్ కు ఆదేశించారు అటెండెన్స్ సమయపాలన పాటించాలని బయోమెట్రిక్ ఇంజనీర్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ గౌతమ్ రెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ సైఫ్ ఖాద్రి ఇన్చార్జి సూపరిండెంటెండ్ డాక్టర్ సుమన్ ఆర్ ఎం ఓ లు ఎం డి యాకూబ్ పాషా, డాక్టర్ టి విజయ్ రెడ్డి, డాక్టర్ నవీన, డిసి హెచ్ ఎస్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వృత్తిలో నిబద్దత,నైపుణ్యం ఉన్నత శిఖరాలకు చేర్చుతుంది.

**ఇంటలిజెన్స్ జగిత్యాల జోనల్ ఇన్స్పెక్టర్ రాజేందర్**

**ఉత్తమ సేవా పతకానికి ఎంపికైన హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ కు సన్మానం.**

**జగిత్యాల బ్యూరో జనవరి 2 ప్రజా జ్యోతి:**



వృత్తిలో అంకితభావం, క్రమశిక్షణతో పనిచేస్తే వారికీ ఆ శాఖలో తగిన గుర్తింపు లభిస్తుందని ఇంటలిజెన్స్ జగిత్యాల జోనల్ ఇన్స్పెక్టర్ బాణాల.రాజేందర్ అన్నారు.<ఇటీవల రాష్ట్రప్రభుత్వంచే ఉత్తమ సేవాపతకానికి ఎంపికైన ఇంటలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ వావిలాల గంగాధర్ ను గురువారం జిల్లా ఇంటలిజెన్స్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఇంటలిజెన్స్ జోనల్ సీఐ బి.రాజేందర్ మాట్లాడుతూ విధినిర్వహణ, సమాచారాన్ని సేకరించడంలో హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ చురుకుగా వ్యవహరిస్తూ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూన్న గంగాధర్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఇంటలిజెన్స్ ఎస్సై వెంకటయ్య తోపాటు జిల్లాలో పనిచేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది

**సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 2, (ప్రజాజ్యోతి)**




కరీంనగర్ జిల్లాలో ట్రాఫిక్ పోలీసులకు అడ్డు అదుపు లేకుండా పోతుందని ఎక్కడపడితే అక్కడ ఫోటోలు తీస్తూ హెల్మెట్ కు వెయ్యి రూపాయల ఫైన్ వేస్తున్నారని, డ్రంక్ అండ్ డ్రైవ్ పేరిట ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ట్రాఫిక్ పోలీసుల బారి నుండి తప్పించుకోవడానికి పక్కదారుల వెంట వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారని దీనిని వెంటనే నియంత్రించాలని,పోలీసులు చట్టాన్ని వాళ్ళ చేతుల్లోకి తీసుకోవడాన్ని నియంత్రించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ప్రభుత్వాన్ని కోరారు.డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుట ఒకేసారి పదుల సంఖ్యలో పోలీసులు రోడ్లపై ఉండి వైన్స్ బారు ఉన్నటువంటి పక్క సందుల్లో నిల్చొని వాహనాలను తనిఖీలు చేస్తూ వేల రూపాయల ఫైన్ లు చేస్తూ నానా ఇబ్బందులు పెడుతున్నారని,ప్రభుత్వానికి ఆదాయం రాబట్టడానికి ప్రజలను వేధిస్తూ వైన్ షాపులు, బార్లకు సమయ పాలన పెంచుతూ ఇబ్బందులకు గురి చేయడం ప్రభుత్వానికి మంచిది కాదని, చట్టానికి లోబడి పోలిసులు పనిచేయాలని,చటాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినప్పటికీ ప్రజల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నవిధంగా ఉన్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా మాట్లాడుతూ తన వద్ద మీ చిట్టా ఉందని, అందరి చిట్టా ప్రజల వద్ద ఉందని చెప్పి ఎమ్మెల్యేలను ప్రజాప్రతినిధులందరిని తన గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నాడని, ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ అమలు చేయకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదని 21000 కోట్లు మాత్రమే మంజూరు శారని,రైతు రుణమాఫీ కావాలంటే 50 వేల కోట్ల పైచిలుకు అవసరమని నేటికీ రైతు రుణమాఫీ సక్రమంగా జరగలేదని,చాలా మంది భూమి ఉన్న రైతులు మరణించారని మరణించినటువంటి వారికి ఇప్పటికీ రుణమాఫీ కాలేదని దీనిపై మంత్రుల వద్ద సరైన సమాధానం లేదని వెంకటస్వామి ఆరోపించారు.ఇప్పటికీ ఇండ్లు లేని నిరుపేదలు ఎంతోమంది ఉన్నారని,అనేకమంది దరఖాస్తులు చేసుకున్నారని వాటన్నింటినీ సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు.కరీంనగర్ నగరంలోని పద్మ నగర్ లో ఉన్నటువంటి కరీంనగర్ పాల డైరీ వ్యర్థ పదార్థాల వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని ,డైరీలో సామర్థ్యం ఉన్న యంత్రాలు లేకపోవడం వల్ల వ్యర్థాలు బయటికి వచ్చి భూగర్భ జలాల్లో కలిసిపోవడంతో నీరు కలుషితమవుతుందని దీంతో గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పుట్టే పిల్లలు కూడా ఆరోగ్యంగా పుట్టక వికలాంగులుగా మారే పరిస్థితి నెలకొన్నదని, కెపాసిటీకి మించి పాలు తయారు చేయడం వల్లనే ఈ వ్యర్థ పదార్థాలు వస్తున్నాయని దీనిని నియంత్రించడం కోసం వెంటనే జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు డైరీని పర్యవేక్షించి ప్రజల ప్రాణాలు కాపాడాలని లేని పక్షంలో సీపీఐ ఉద్యమాలు నిర్వహిస్తుందని వెంకటస్వామి తెలిపారు. గతంలో గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న డైరీ కి టాక్స్ తక్కువగా ఉండేదని ప్రస్తుతం నగరపాలక సంస్థ పరిధిలో డైరీ ఉందని ట్యాక్సీ కూడా పెరుగుతుందని ఎంత టాక్స్ పెరిగిందో ఎంత చెల్లించారో నగరపాలక సంస్థ మేయర్ పాలక వర్గం, అధికారులు బహిర్గతం చేయాలని వెంకటస్వామి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తో నేటికీ సీపీఐ స్నేహపూర్వకంగా ఉన్నందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ కి బలమున్న చోట పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నామని కాంగ్రెస్ పార్టీ కూడా తమకు సహకరించాలని లేనిపక్షంలో బిజెపియేతర పక్షాలను కలుపుకొని పనిచేయక తప్పదని, సీపీఐ 100 సంవత్సరాల్లోకి అడుగుడిన నేపథ్యంలో గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకుంటూనే ఒంటరిగానైనా పోటీ చేయడానికి సిద్ధంగా ఉందని వెంకటస్వామి తెలిపారు.సివిల్ సప్లై హమాలీ కార్మికులు న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నారని ఆ సమ్మెను విచ్చిన్నం చేయడానికి ప్రభుత్వం పోలీసులతో అధికారులతో హమాలీలను భయపెట్టడం మంచిది కాదని ప్రభుత్వం ముందుకు వారి సమస్యలు పరిష్కరించాలని అలాగే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే పాలక ప్రభుత్వాలపై వారి విధానాలపై పోరాటాలు నిర్వహించక తప్పదని వెంకటస్వామి హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బేకుమ ల్ల స మ్మయ్య, పైడిప ల్లి రాజు,కంది రవీందర్ రెడ్డి,బోనగిరి మహేందర్ లు పాల్గొన్నారు